రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)

అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 22 | మంగళవారం 11 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 22 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 TUESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00


## జగన్ కు ప్రతిపక్ష హోదా- తన నిస్సహాయత చెప్పేసిన స్పీకర్ ?



అమరావతి: ఏపీలో గత ఎన్నికల్లో 11 సీట్లు సాధించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కూటమి ప్రభుత్వం విపక్ష నేత హోదా ఇవ్వకుండా నిరాకరించింది. ఇదే అంశంపై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని పలుమార్లు కోరిన జగన్.. ఆయన పట్టించుకోకపోవడంతో హైకోర్టును సైతం ఆశ్రయి ంచారు. అయినా జగన్ కు ఊరట దక్కలేదు. ఈ నేపథ్య ంలో స్పీకర్ అయ్యనపాత్రుడు జగన్ కు విపక్ష నేత హోదా విషయంలో తన నిస్సహాయతను బయటపెట్టేశారు. అదీ ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలోనే కావడం మరో విశేషం.వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్గా బాధ్యతలు చేపట్టిన సమయంలో సూచించానని అయన్నపాత్రుడు తెలిపారు. కానీ జగన్ అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని, ఇదేం విచిత్రమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సెటైర్లు ప్రస్తుతం వైఎస్ జగన్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యకు ప్రతిపక్ష నేత హోదా రాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి స్పష్టం చేశారు. 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే గానీ ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే వీలు లేదన్నారు. అసెంబ్లీ స్పీకర్ గా తనకు ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకోలేనన్నారు. అసెంబ్లీ నియమాలు, నిబంధనలు జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యల్పై చర్చించాలని స్పీకర్ సూచించారు.తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన వైఎస్ జగన్ అసెంబ్లీకి రావాలంటూ పదే పదే స్పీకర్, అధికార కూటమి నేతలు చేస్తున్న డిమాండ్లపై ఘాటుగా స్పందించారు. తాను విపక్ష నేత హోదా అడుగుతుంటే ఇవ్వకుండా నంబర్లను సాకుగా చూపుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో సీఎంగా చంద్రబాబుకు ఇచ్చినంత సమయం తనకూ ఇస్తే వస్తానని తేల్చిచెప్పేశారు. అలా ఇవ్వడం లేదు కాబట్టే తాను చెప్పాలనుకున్న విషయాన్ని ఇంట్లో నుంచే ప్రజలకు చెబుతున్ననట్లు పేర్కొన్నారు.

## హోం మంత్రి అనిత మానవత్వం



అమరావతి: ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయ పడిన యువతికి స్వయంగా సపర్యలు చేశారు. వివరాల్లోకి వెళితే... పల్నాడు జిల్లా నరసరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద ఈ ఉదయం బైక్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువతి గాయపడింది. ఇదే సమయంలో అదే మార్గంలో శ్రీశైలం పర్యటనకు వెళుతున్న అనిత దీన్ని గమనించారు. తన కాన్వాయ్ ఆపించి, గాయపడిన యువతి వద్దకు వెళ్లారు. ఆమెకు మంచినీరు అందించి, సపర్యలు చేశారు. ధైర్యం చెప్పారు. అనంతరం మరో వాహనంలో ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేసి, అక్కడి నుంచి శ్రీశైలంకు బయల్దేరారు.

### చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి పట్ల ..

## తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్



అమరావతి: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై కాదు... ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు."కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం రంగరాజన్ నాకు పలు విలువైన సూచనలు అందజేశారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇవ్వాలని జనసేన తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## పెద్దిరెడ్డి కుటుంబం ఒక ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుంది: వర్ల రామయ్య



అమరావతి:పెద్దిరెడ్డి కుటుంబం రాష్ట్రంలో ఒక మాఫియాలా తయారై... ఒక ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు వర్ల రామయ్య మీడియా సమావేశం నిర్వహించారు.గతంలో తన అక్రమ సంపాదనతో జగన్ ను పడగొట్టి తాను ముఖ్యమంత్రి కావాలని కూడా పెద్దిరెడ్డి అనేకసార్లు ప్రయత్నించారని ఆరోపించారు. పెద్దిరెడ్డి కుటుంబం అధికారాన్ని గుప్పెట్లో పెట్టుకొని... గనులు, ఖనిజం, ఇసుక, ప్రభుత్వ స్థలాలు, పేదల, అటవీ భూములు, ఎర్రచందనం, యధేచ్ఛగా దోచుకున్నారని అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే సామ, దాన, భేద, దండోపాయాలు ఉపయోగించి నోరు మూయించేవారని తెలిపారు. అధికారులు కూడా వీరి చేష్టలు చూసీ చూడనట్లు ఉండాల్సిందేనని, ఎదురుతిరిగితే తిప్పలు తప్పవని వివరించారు. పెద్దిరెడ్డి 238 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించాడంటే... అటవీ చట్టం ఇతనికి ఎన్ని జీవిత శిక్షలు వేయొచ్చో చెప్పాలి. గనుల శాఖలో 400 మందికి ప్రైవేటుగా ఉద్యోగాలిచ్చాడంటే ఈ పెద్దిరెడ్డి ఎంతటి ఘనాపాటో అర్థం చేసుకోవచ్చు.పెద్దిరెడ్డి ప్రెస్ లో తాను తప్పు చేయలేదని ఎప్పుడూ చెప్పలేదుగానీ... నన్నెవరూ ఏమీ చేయలేరని మాత్రం పదే పదే చెప్పేవాడు. పెద్దిరెడ్డి పాపాల్లో జగన్ కు భాగముండబట్టే ఇతని అవినీతి సామ్రాజ్యాన్ని జగన్ ఏనాడూ ప్రశ్నించలేదు. చంద్రబాబు పుంగనూరు వెళతానంటే.. నా పుంగనూరులో అడుగుపెట్టడానికి వీల్లేదని నిరోధించిన అరాచకవాది ఈ పెద్దిరెడ్డి. గనులేమో పెద్దిరెడ్డి, అటవీశాఖ పెద్దిరెడ్డి శ్రీమతికి, మద్యం అవినాష్ రెడ్డికి, ఎర్రచందనం పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకనాథ్ రెడ్డికి... ఇలా పంచుకుని రాష్ట్రాన్ని కొల్లగొట్టారు. అనేక ఎకరాల అటవీ భూములను కొల్లగొడుతుంటే అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. అటవీశాఖ అధికారులు ఇప్పుడైనా రంగంలోకి దిగాలి. విజిలెన్స్ రిపోర్టును బేస్ చేసుకొని రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేం డిమాండ్ చేస్తున్నాం. రాక్షస సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న పెద్దిరెడ్డిపై వెంటనే ఫారెస్టు యాక్టు కింద కేసు రిజిష్టర్ చేయాలి. పెద్దిరెడ్డి కుంటుంబం విదేశాలకు పారిపోయే అవకాశముంది, కావున ఆ నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారి పాస్ పోర్టులు స్వాధీనం చేసుకోవాలి.

## తూర్పు గోదావరి జిల్లాలో కోళ్ల మృత్యువాత... చికెన్ కు దూరంగా ఉండాలంటున్న అధికారులు!




అమరావతి: తూర్పు గోదావరి జిల్లాలో పెద్ద సంఖ్యలో కోళు ్ల చనిపోతుండడం పట్ల అధికారులు అప్రమత్తం అయ్యారు. కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగానే మృత్యువాత పడుతున్నట్టు తేల్చారు. కొన్ని రోజుల పాటు ప్రజలు చికెన్ కు దూరంగా ఉండాలని సూచించారు. చికెన్ వినియోగం తగ్గించాలని అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో కోళ్లు చనిపోతుం డడంతో అధికారులు పలు గ్రామాల్లోని కోళ్లఫారంల నుంచి శాం పిల్స్ సేకరించారు. కానూరు గ్రామంలోని కోళ్ల ఫారం నుంచి సేకరించిన శాంపిల్స్ బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా నిర్ధారణ అయ్యాయి. బర్డ్ ఫ్లూ కలకలం నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం కంట్రోల్ రూం ఏర్పాటు చేసింది. వివరాల కోసం 95429 08025 నెంబరుతో ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికారులు సూచించారు.

## స్పీడ్ బ్రేకర్లను మరిచారా ?....

### ప్రమాదం జరిగితే తప్ప స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయరా ?



రాయల్ జర్నలిజం (కుప్పం) ఫిబ్రవరి 10 : చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కునత్తం గ్రామ పంచాయితీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న మూడు కూడలి రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి మీదుగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఈ మూడు కూడలి రహదారి వద్ద మితిమీరిన వేగంతో వాహనాలు వెళుతుంటాయి. ఈ రహదారి వద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. మూడు కూడలి రహదారి వద్ద పాఠశాల విద్యార్థులు బిక్కుబిక్కుమ ంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్పీడు బ్రేకర్ లేనందువలన వాహనాలు ఢీకొట్టే ప్రమాదం లేకపోలేదు. ఆర్ అండ్ బి అధికారులు మాత్రం వాటిని పట్టించుకున్నట్లు కనిపిం చడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెక్కునత్తం పంచాయితీ ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న మూడు కూడలి రహదారి వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమమును ప్రారంభించిన సంయుక్త కలెక్టర్ ప్రకాష్ జైన్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) ఫిబ్రవరి 10 : (ఎన్. డి. డి - నేషనల్ డి వార్మింగ్ డే ) జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఫిబ్రవరి 10 కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకాష్ జైన్ చెరుకుపల్లి మండలంలోని కావూరు బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన ఇలాంటి పరాన్నజీవుల వ్యాధులను దూరంగా ఉంచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు ఆగస్టు మాసములలో ఆరు నెలలకు ఒకసారి ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరముల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ 400 యంజి టాబ్లెట్స్ ను మధ్యాహ్నం భోజనం తర్వాత నమిలి మ్రింగించడం జరుగుతుంది. దీనివలన పిల్లలలో నులి పురుగులు, కొంగి పురుగులు , ఎలిక పాములు, బద్దె పురుగులు మొదలైన పరాన్న జీవులు నశించి వారిలో పోషకాహార లోపము , రక్తహీనత నివారించబ డుతుంది. తద్వారా మానసిక వికాసం పెంపొందుతుంది. చదువులో చురుకుదనం పెరుగుతుందని అన్నారు. తరువాత జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ గారు మాట్లాడుతూ భోజనానికి ముందు విరోచనానికి వెళ్లి వచ్చిన తరువాత అలాగే బయట ఆటలాడుతున్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రముగా కడుక్కోవాలని, ఆ కడుక్కునే పద్ధతిని వివరించారు. జిల్లాలో ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు 327,530 మంది ఉన్నారని, 1880 అంగన్వాడి సెంటర్స్ లో 66,814 మంది, 1421 ప్రభుత్వ పాఠశాలలలో 106428 మంది, 506 ప్రైవేటు పాఠశాలలలో 68524 మంది, 43 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 65284 మంది,13 ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో 9250 మంది,19 సాంకేతిక కళాశాలలో 2450 మంది, 6 ఇంజినీరింగ్ కళాశాలలో 22 00 మంది, 20 డిగ్రీ కళాశాలలో 5005 మంది, 3 నర్సింగ్ కళాశాలలో 285 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ ఈరోజు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం తర్వాత మ్రింగించడం జరుగుతుం దన్నారు. అలాగే స్కూలు బయట ఉన్న పిల్లలు 1250 మంది పిల్లలకు అంగన్వా డి స్కూల్స్ మరియు ఆశాల ద్వారా మ్రింగిస్తా మన్నారు. ఈరోజు మాత్రలు వేసుకోకు ండా మిగిలిపోయిన పిల్లలకు మాప్ అప్ డే ఫిబ్రవరి 17వ తేదీన మ్రింగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామలక్ష్మిగారు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ (ఎన్ సి డి %ఊ% ఆర్ బి ఎస్ కే అధికారి డాక్టర్ ఎం. సౌజన్య గారు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మనోజ్ ప్రద్యుత్ కుమార్ గారు,జిల్లా విద్యాశాఖ అధికారి , స్థానిక కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అబ్దుల్ సమద్, డాక్టర్ సాలెహా జుబేర్, చెరుకుపల్లి మండల అభివృద్ధి అధికారి, చెరుకుపల్లి మండల తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# రోజు రోజుకు రెచ్చిపోతున్న రేషన్ మాఫియా....

## కఠిన చర్యలు తీసుకోవాలి... పర్రె కోటయ్య



రాయల్ జర్నలిజం (బాపట్ల ) ఫిబ్రవరి 10 : పేదలకు చేరవలసిన బియ్యాన్ని దళారులు అడ్డగోలుగా బొక్కేస్తున్నారని "జై బీమ్ రావ్ భారత పార్టీ" బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పిట్లవానిపాలెం మండలం కర్లపాలెం మండలంలో భారీ ఎత్తున రేషన్ మాఫియా జరుగుతుం దని, కర్లపాలెం మండలం పరిధిలో శనివారం బాపట్ల రూరల్ పోలీసులు సుమారు 60 బస్తాలు రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని, నియోజ కవర్గం లోని బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాల పరిదిలో రేషన్ మాఫియా మొత్తం సిండికేట్ గా ఏర్పడి డీలర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజల వద్దనుండి రేషన్ బియ్యం కొని వారికి ఒక కేజీ 15 రూపాయలు కు అమ్మకపోతే డీలర్లపై కేసులు బనాయి0చేలా చేస్తామని, పిట్టల వానిపాలెం మండలంకు చెందిన కొంతమంది సిండికేట్ గా తయారయ్యి బాపట్ల నియోజకవర్గం డీలర్లు మొత్తాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మా పార్టీ దృష్టికి తీసుకు వచ్చారని, బాపట్ల నియోజకవర్గంలో మొత్తం దాదాపుగా 183మంది డీలర్లు ఉండగా ప్రతినెల 1000 రూపాయలు చొప్పున, అదేవిదంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి 1300 రూపాయిల డీలర్లు కొందరు వారి వద్ద మొరపెట్టుకున్నారని పర్రె కోటయ్య తెలిపారు. అంతేకాకుండా ప్రతి నెల అందించు రేషన్ లో కేవలం బియ్యం మాత్రమే అందిస్తున్నారని పంచదార మరియు కందిపప్పు ఇవ్వటం లేదని మాకు స్వయంగా తెలుపతమే కాకుండా సోషల్ మీడియా ద్వారా తెలియ పరుస్తున్నారని అన్నారు. రేషన్ సిండికేట్ మాఫియా వారు స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తాలూకా అని చెప్పుకోవటం వల్ల కూటమి ప్రభుత్వానికీ, మరియు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కు చెడ్డ పేరు వస్తుందని రేషన్ సిండికేట్ మాఫియా ఆటలు కట్టించక పోతే శాసన సాభ్యుని పైన అదేవిదంగా కూటమి ప్రభుత్వం పై విశ్వాసం కోల్పోతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు స్పంది0చి చెర్యలు తీసుకోవాలని "జై బీమ్ రావ్ భారత పార్టీ" తరపున డిమా0డ్ చేస్తున్నామన్నారు.

# దేశవ్యాప్తంగా బోదకాలు వ్యాధి నివారణకు 111 జిల్లాల్లో మందుల పంపిణీ



అమరావతి రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : దేశ వ్యాప్తంగా 2030 నాటికి బోదకాలు వ్యాధి విస్తరణను అరికట్టే కార్యక్రమంలో భాగంగా నేడు 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో ఈ వ్యాధి నివారణ మందుల పంపిణీని చేపట్టారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ గా పిలవబడే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తో పాటు అన్ని రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశం ముందుకు సాగుతున్నందున 2030 నాటికి దేశంలో బోదకాలు విస్తరణను పూర్తిగా నిర్మూలించే సమిష్టి ప్రయత్నం విజయం సాధించేందుకు రాష్ట్రమంత్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో బోదకాలు వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆరోగ్య శాఖా మంత్రి హామీ ఇస్తూ... ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్ని వివరించారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జరిగిని వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్రీ జి.వీరపాండియన్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే బోదకాలు నిర్మూలనకు ప్రతి ఏడాది ఫిబ్రవరి మరియు ఆగష్టు మాసాల్లో వ్యాధి నిరోధక మందుల సరఫరా జరుగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని విజయనగరం జిల్లా గుర్ల, పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలాల్లో మందుల పంపిణీ చేపట్టారు. రెండేళ్లలోపు చిన్నారులు, గర్భిణీలు, తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారిని మినహాయించి ఇతరులందరికీ మందులు పంపిణీ చేస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వయసును బట్టి తగు మోతాదులో డిఇసి( డై ఇథైల్ కార్బామజైన్) మరియు అల్బెండజోల్ బిళ్లలను పంపిణీ చేస్తారు. ఈ మేరకు గుర్ల మండలంలో 61,015 మందికి, బలిజిపేట మండలంలో 57,875 మందికి బోదకాలు నివారణ మందుల పంపిణీ చేపట్టారు. మొత్తంగా 4,16,116 మందు బిళ్లల్ని పంపిణీ చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మొత్తం 40,877 బోదకాలు వ్యాధి గ్రస్థులున్నారు. ఈ వ్యాధి నిరోధక కార్యక్రమాల ఫలితంగా వ్యాధి విస్తరణ తగ్గుముఖం పట్టి 2014 నుండి 196 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. ఇందులో అత్యధికంగా అవిభక్త విజయనగరం జిల్లాలో ఈ కాలంలో 77 మందికి బోదకాలు వ్యాధి సంక్రమించింది. 50 మంది వ్యాధి గ్రస్థులతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో ఉంది. కేంద్రం రూపొం దించిన నియమాల మేరకు ఒక శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు బోదకాలు వ్యాపిస్తే ఆ ప్రాంతాల్లో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్నిచేపడతారు.

**బోదకాలు వ్యాధిపై పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి**

ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బోదకాలు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లు, కరప్రత్రాల్ని విడుదల చేశారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు, కమీషనర్ జి.వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు

# మానవతా వాది నాయకర్



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : మానవతావాది మల్లాడి సత్యలింగం నాయకర్అందరికిని ఆదర్శం అని ఎమ్.ఎస్.ఎన్.చారిటీస్ ఛైర్మన్ వ్యవస్థాపక ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ అన్నారు. జగన్నాథపురం ఎమ్.ఎస్.ఎన్. చారిటీస్ వ్యవస్థాపకులు మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ 110 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది .ముందుగా మల్లాడి సత్యలింగం నాయకర్ రథాన్ని జగన్నాథపురం పుర వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో 3000 మంది ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు,ఆంధ్ర పాలిటెక్నిక్ విద్యార్థులు, నాయకర్ అభిమానులు పాల్గొన్నారు.ఛైర్మన్, వ్యవస్థాపక ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్.ఎస్.ఎన్.చారిటీసు సహాయక కమీషనర్ కార్యనిర్వాహణాధికారి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి నాయకర్ అన్నారు. సంస్థ అభివృద్ది కి కృషి చేస్తానన్నారు. ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు విద్యాసంస్థల్లో చదువుతూ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశలలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు,పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎస్.ఎన్ పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి పూర్వపు ధర్మకర్తల మండలి సభ్యులు పొన్నమండ విజయ్ కుమార్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉషారాణి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ కుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం,ప్రాథమిక పాఠశాల బి.గంగాధరరావు,రెడ్ క్రాస్ కార్యదర్శి శివకుమర్,కొంపెల్ల సత్యనారాయణ , వి.ఎల్. గాంధీ,అమ్మకవి కొండేపూడి తాతబ్బాయి, రమణమూర్తి, ఆదిత్యశర్మ, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త వై.శివప్రసాద్,పాఠశాల, కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జి. క్రాంతివీర్, కె.ఎన్ శ్రీనివాస్,వంశీ, చంద్రమౌళి,అవధాని, సి.హెచ్ చిట్టిబాబు, శ్రీమన్నారాయణ,కేసరి శ్రీనివాసరావు, జె.వెంకటేష్,వి.గోవిందు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాడపాలెం సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం



వాడపాలెంరాయల్ జర్నలిజంఫిబ్రవరి 10 : గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా శ్రీ బండారు ఆడపడుచు సత్తెమ్మ తల్లి కుటుంబ సభ్యులతో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గి రెడ్డి గారు సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే జొన్నాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ రాజకీయ కుట్ర

**అధికార పార్టీలు వెనక్కి తగ్గకపోతే**
**మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్**




కాకినాడ:(రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : ఎస్సీ వర్గీకరణ రాజకీయ కుట్ర మాత్రమేనని, అధికార పార్టీలు వెనక్కు తగ్గకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుం దని రాక్స్(కుట్రపూరిత ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక గర్జన),మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్.రత్నాకర్ పేర్కొన్నారు.దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామ ని స్పష్టం చేశారు.అధికార పార్టీలు వెనక్కి తగ్గక పోతే తగు మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న వైఖరి సక్రమంగా లేదని విమర్శించారు. కాకినాడలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ మాలల భవిష్యత్తు కోసం పునరాలోచించాలన్నారు.అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణపై కుట్ర చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వాస్తవాలు తెలుసుకోకపో తే తీవ్రంగా నష్టపోతారని రత్నాకర్ హెచ్చరించారు. దళితులందరు వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడేందు కు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు.

# మల్లాడి సత్యలింగం నాయికర్ 110వ వర్ధంతి వేడుకలు

కాకినాడ(రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : భారతీయ సమాజానికి వెలకట్టలేని సేవలు అందించిన మహోన్నత దాత, విద్యోద్యమ నిర్మాత మల్లాడి సత్యలింగం నాయికర్ 110వ వర్ధంతిని పురస్కరించుకుని, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి అధ్యక్షత వహించగా, ఎంఎస్ఎమ్ చారిటీస్ ట్రస్ట్ ఛైర్మన్ మల్లాడి కార్తిక్ నాయికర్ ముఖ్య అతిథిగా, కాకినాడ ఎమ్మెల్సీ, కర్రి పద్మశ్రీ గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం. కమల కుమారి మాట్లాడుతూ, "మల్లాడి సత్యలింగ నాయికర్ జీవిత మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. సామాజిక సేవలో ఆయన చూపించిన విశిష్టమైన దారి, విద్యాభివృద్ధి , ఆలయాల నిర్మాణం, పేదల సంక్షేమానికి ఆయన అందించిన సహాయ సహకారాలు చారిత్రక ప్రాముఖ్యత కలిగినవి. నేటి తరానికి ఆయన సేవలను తెలియజేసే ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో అవసరం" అని అభిప్రాయపడ్డారు.ప్రధాన అతిథి మల్లాది కార్తిక్ నాయికర్ మాట్లాడుతూ, "నాయికర్ గారి సమాజ సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు యువత శ్రద్ధ చూపాలి. మా కుటుంబం తరపున విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విధంగా ఆయన సేవలను గుర్తుంచడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కాకినాడ ఎమ్మెల్సీ, పద్మశ్రీ మాట్లాడుతూ, "మల్లాది సత్యలింగ నాయికర్ జీవిత సాఫల్యం ధర్మం, దాతృత్వం, సేవా భావంతో కూడుకున్నది. నేటి యువత ఆయన ఆశయాలను అవగాహన చేసుకుని సమాజసేవలో ముందుండాలి. ఆయన వంటి మహనీయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనసాగించేందుకు యువత ముందుకు రావాలి" అని అన్నారు.డీసీఎంఎస్ అధ్యాపకులు మనోజ్ దేవ మల్లాడి సత్యలింగ నాయికర్ ఆత్మీయ స్మృతులుగా నిలిచే సుమారు మూడు దశాబ్దాల క్రితం ఉన్న లైఫ్-సైజ్ పెయింటింగ్ పునరుద్ధరణ ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ, కర్రి రామారావు, పి.విజయ్ కుమార్, డా. ఎం పోచయ్య, శ్రీమతి రాధామాధవి, మహమ్మద్ నదీమ్, డా శ్రీరామరాజు, డా నానిబాబు, డా స్టీఫెన్, సూరిబాబు విశ్వవిద్యాలయం అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, ఇతర గౌరవనీయులు పాల్గొని మల్లాడి సత్యలింగ నాయికర్ గారి సేవలను స్మరించుకున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# రక్తదాతలను ప్రోత్సహిద్దాం మరొకరి ప్రాణాలు కాపాడుదాం

కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : రక్తదాతలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ది. కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ(కేసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు దివంగత కోసూరి యదుసూర్య జయంతి సందర్భంగా స్థానిక సూర్యారావుపేటలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత కే సి బి ఎస్ వ్యవస్థాపకులు కోసూరి కృష్ణారావు, కోసూరి ఎదుసూర్య విగ్రహాలకు పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటైన ఈ రక్తదాన శిబిరంలో సంస్థ ఉద్యోగులు, సభ్యులు, ఖాతాదారులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానం ప్రాణాపాయంలో ఉన్న మరొకరికి ప్రాణదానం వంటిదన్నారు. కేసిబిఎస్ ఉపాధ్యక్షులు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ రోజువారీ కార్యకలాపాలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందన్నారు. ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కే సి బి ఎస్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. మేనేజర్ చీమలకొండ గంగాధరం రక్తదాన శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. రక్తదానం చేసిన వారందరినీ సంస్థ పాలకవర్గ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో



కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కేసిబిఎస్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏవియన్ ఇన్ఫ్లుఎంజా నివారణ, నియంత్రణకు కార్యాచరణ

## ప్రజలు కొన్ని రోజులు పాటు చికెన్ తినడం తగ్గించాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : పెరవలి మండలం కానూరు గ్రామంలోని పౌల్ట్రీల్లో బరల్డ్ బ్లూ శాంపిల్స్ పాజిటివ్ గా ల్యాబ్ నిర్ధారించినందున కానూరు కేంద్రంగా 10 కిలోమీటర్ల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా నివారణ, నియంత్రణ కార్యాచరణ పై కలెక్టర్ పి. ప్రశాంతి పోలీస్, రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, ఫారెస్టు సమన్వయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్షిస్తూ పెరవలి మండలం కానూరు గ్రామంలోని పౌల్ట్రీ ల్లో బర్డ్ ఫ్లూ శాంపిల్స్ పాజిటివ్ గా పూణే ల్యాబ్ నిర్ధారించడం జరిగిందన్నారు. కానూరు గ్రామం పరిధిలో ఒక కిలోమీటర్ రెడ్ జోన్ గాను, పది కిలోమీటర్లు సర్వేలెన్స్ జోన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పరిధిలో 144, 133 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బర్డ్ ఎక్కడ చనిపోతున్న ఆ ప్రాంతపు ప్రజలు, అధికారులు వెంటనే పశుసంవర్ధక శాఖ వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. వైరస్ లక్షణాలు ఏ ఒక్కరిలో కనిపించిన వారికి యాంటీ వైరస్ మందులు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఆయా పౌల్ట్రీ నుంచి ఒక కిలోమీటర్ లోపు బర్డ్(కోళ్లు), క్రోడిగుడ్లను కాల్చి వేయాలన్నారు. ఇప్పటికే 75 శాతం వాటిని కాల్చి వేయడం జరిగిందన్నారు. గడచిన ఐదు, ఆరు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లు ను ఏ ఏ ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా అయిన సమాచారం తెలుసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. కానూరు గ్రామానికి ఎటువంటి బర్డ్ రాకుండా వెలుపలకి, బయటికి వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేయాలన్నారు. ఒక్కొక్క గ్రామానికి అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులను, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ లను నియమించామన్నారు. ప్రజలు కొన్ని రోజులు పాటు




చికెన్ తినడం తగ్గించాలని సూచించారు. కానూరు పరిధిలో 10 కిలోమీటర్ల లోపు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల్లో ఏమైనా బరల్డ్ ఫ్లూ లక్షణాల్లో ఉన్నది? లేనిది ? తెలుసుకొని వైద్య సహాయాన్ని అందించే విధంగా వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి సూచించారు. అదేవిధంగా చికెన్ షాపులను గుర్తించి కొన్ని రోజులు షాపులను మూసివేయడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వారికి వెంటనే వైద్య సహాయాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎటువంటి లక్షణాలు ఉన్న వెంటనే సమాచారాన్ని కంట్రోల్ రూమ్ కు నెంబర్ కు 95429 08025 ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు జేయాలన్నారు. ఈ కంట్రోల్ రూమ్ లో డాక్టర్ భరత్ అందుబాటులో ఉంటారన్నారు. వైరస్ ప్రబలకుండా ప్రతి మండలంలో ఇంటింటికి 2 శాతం సోడియం క్లోరైడ్ పిచికారి చేయాలన్నారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు నిడదవోలు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు వైరస్ ప్రభలకొండ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలన్నారు. పౌల్ట్రీ యాజమానులు చనిపోయిన బర్డ్ ను కాలువల్లో విడిచి పెట్టవద్దని, వైరస్ నీటి ద్వారా చోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. క్రిమిసంహారక కోసం పి పి ఈ మరియు శానిటైజేషన్ మెటీరియల్‌లతో పూర్తిగా అమర్చబడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల తగినంత సంఖ్యలో ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో రాపిడ్ టీమ్ లను నియమిస్తున్నామని, బర్న్ ఫ్లూ లక్షణాలు సంబంధించి ఎక్కడ నుంచి ఎటువంటి సమాచారం వెంటనే ఆ ప్రదేశానికి వెళ్లే విధంగా స్పందించాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి జిల్లాలో వలస పక్షులు వివరాలు వాటి మరణాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలన్నారు.రోజువారి నివేదిక ప్రభుత్వానికి సమర్పించవలసి ఉన్నందున విధులు నిర్వహించే సంబంధిత సమన్వయ అధికారులు ప్రతిరోజు డేటాను సిద్ధం చేయాలన్నారు.జిల్లాలో నల్లజర్ల, సీతానగరం మండలం మిట్టిపాడు లో కూడా పౌల్ట్రీ కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉన్నందున అధికారులు ఆయా ప్రదేశాల్లో కూడా ఒక కిలోమీటర్ రెడ్ జోన్ , 10 కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్సు జోన్ గా ప్రకటించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ గతంలో కేరళ, గత ఏడాది నెల్లూరు జిల్లాలో నమోదు అయినట్లు తెలిపారు. మన జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున అధికారులు వైరస్ వ్యాప్తి కాకుండా నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామపంచాయతీలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా టామ్ టామ్ చేయించాలన్నారు.జిల్లా అదనపు ఎస్పీ ఏ.సుబ్బరాజు మాట్లాడుతూ ఏవియన్ ఇన్ఫ్లుఎంజా నియంత్రణ పై ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పది కిలోమీటర్ల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి. ఎ.సుబ్బరాజు, డి ఆర్ ఓ టి. సీతారామ మూర్తి, డి ఎంహెచ్ఓ డా. కె. వెంకటేశ్వరరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిపిఓ వి. శాంతామణి, మున్సిపల్ అదనపు కమీషనర్, మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల శిభిరంపై కాకినాడ ఏ ఎస్ పి ఆధ్వర్యంలో దాడి

తాళ్లరేవు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్., వారి ఆదేశాలతో, కాకినాడ ఎస్ డి పి ఓ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీఎస్., వారి ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి కోడి పందాలు ఆడుతున్న వారిపై దాడి, 119 మందిని అరెస్టు చేసి, రూ 9,87,000/- నగదు,5 కార్లు, 21 బైకులు స్వాధీనం.కోరింగ పోలీస్ స్టేషన్ పరిధిలో జి వేమవరం గ్రామంలో పెంకె రాంబాబు ఏచొల్లంగి రాంబాబు మామిడి తోటల్లో కోడి పందాలు ఆడుతున్న వారిపై, కోరింగ ఎస్ ఐ సత్యనారాయణ, స్టేషన్ సిబ్బంది మరియు కాకినాడ రూరల్ సిబ్బంది స్పెషల్ పార్టీతో దాడి చేసి, 119 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.9,87,000/- నగదు, 112 పందెపు కోళ్లు, 5 కార్లు, 21 బైకులు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కోరింగ ఎస్ ఐ సత్యనారాయణ, ముద్దాయిలు, కోళ్లు, నగదును ఛార్జి షీట్ తో గౌరవ కోర్టులో ప్రవేశ పెట్టనున్నారు.



# విద్యావంతుల ఎన్నికల్లో లక్ష్మణరావుని గెలిపించుకుందాం

## జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

గుంటూరు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 8 : ఫిబ్రవరి 27వ తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న విద్యావేత్త కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించుకుందామని పట్టభద్రులకు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పిలుపునిచ్చారు .ఈనెల 10వ తేదీన గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కె ఎస్ లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమంలో వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.విభజన హామీల అమలు కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం, ఉపాధ్యాయుల హక్కుల సాధనకై, నిరుద్యోగుల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తున్న కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రచయితగా, మేధావిగా, వక్తగా, విశ్లేషకుడిగా ప్రజల బాగోగులకై నిరంతరం శ్రమిస్తున్న




శ్రామికుడు మన కె ఎస్ లక్ష్మణరావు అని పేర్కొన్నారు.పిడిఎఫ్ ఎమ్మెల్సీగా, ఫ్లోర్ లీడర్ గా నమ్మిన సిద్ధాంతాలకై నిజాయితీగా, నిబద్ధతతో నిరంతరం పనిచేస్తున్న కె ఎస్ లక్ష్మణరావు గెలుపు మనందరి గెలుపుగా భావించాలన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మిక, కర్షక, మహిళా, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావుకి కుల, మత, ధన రాజకీయాలకతీతంగా ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని, ప్రజల వాణిని, గొంతుకను శాసనమండలిలో ప్రతిధ్వనించేలా కృషి చేయాలని కోరారు.రాజ్యాంగబద్ధ పాలనకు బదులు రాజకీయ పాలన కొనసాగుతున్న నేటి తరుణంలో రాజ్యాంగబద్ధ పాలన కోసం కృషి జరగాలన్నారు. అధిక జనాభా ఉన్న నేటి సమాజంలో మరింత పిల్లల్ని కనాలని ఉద్బోధిస్తున్న నేటి పరిస్థితుల్లో, 12 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో ఉన్న నేటి ఆర్థిక పరిస్థితుల్లో మరో 90 వేల కోట్ల అప్పు చేసి మరీ గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలనే పెడ ధోరణుల మధ్య 5 కోట్ల ప్రజల ప్రజావాణిని శాసనమండలిలో వినిపించడానికి 14 సంవత్సరాల శాసనమండలి సభ్యునిగా అనుభవం ఉన్న కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించవలసినదిగా ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్లకు జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ముమ్మిడివరం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 10 : ముమ్మిడివరం మండలం అన్నం పల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. యానం నుండి పల్లంకురు మోటార్ సైకిల్ పై వెళుతున్న ముగ్గురు యువకులు ఎదురుగా వస్తున్న వ్యాన్ ను తప్పించబోయి డివైడర్ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పల్లంకూరు శివారు ఐచెరువుకు చెందిన బూల చింటూ 20 అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో అమలాపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



# జాతీయ నులు పురుగు దినోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిది గా పాల్గొన్న మల్లాడి కృష్ణా రావు




యానాం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి -10 : యానాంజాతీయ నులు పురుగు దినోత్సవ సందర్భంగా చిన్నారులకు మందులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు వారి చేతులమీదుగా విద్యార్థులకు మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి , హాస్పిటల్ డిడి రవిశంకర్ , విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లాలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా

భీమవరం: (నేటి సత్తా విలేకరి) ఫిబ్రవరి 8 : ఫిబ్రవరి 10వ తేదీన ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్ కోడ్ ఉన్నందున తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని పశ్చిమ గోదావరి జిల్లా, జిల్లా నిషేధ %డ% ఎక్సైజ్ అధికారి / లైసెన్సింగ్ అథారిటీ డాక్టర్ ఆర్.ఎస్.కుమారేశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం కలెక్టరేట్‌లోని "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ హాల్ (%భ+=వా%)"లో 10.02.2025న ఉదయం 10:00 గంటలకు నిర్వహించవలసిన లాట్ల డ్రా తత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది అన్నారు. ఈ విషయం అందరూ అభ్యర్థులు గమనించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజ్ఞప్తి చేసారు. లాటరీ ప్రక్రియకు సంబంధించి తదుపరి షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు

# ఏలూరు తరలి వెళ్లిన భీమవరం ఎన్డీఏ నాయకులు



భీమవరం (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 10 : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఎన్డీఏ కుటమీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమానికి భీమవరం నుండి కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ పీఏసీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి నియోజకవర్గ ఎన్డీఏ



కూటమి నాయకులు 60 కార్లలో ఏలూరు తరలి వెళ్లారు.భీమవరం టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడుకు మాజీ ఎమ్మెల్సీ భుద్ధ నాగజగదీశ్వరరావు కార్లర్యాలీని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు వీరవాసరం మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కొల్లేపర శ్రీనివాస్ యరకరాజు గోపాలకృష్ణరాజు భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న ఎన్డీఏ కుటమీ నాయకులు మేంగాని నారాయణమ్మ కోళ్ల నాగేశ్వరరావు వెంఢ్ర శ్రీనివాస్ నాగిడి తాతాజీ కోళ్ల సీతారాం గొల్లపల్లి విజయలక్ష్మి ఆకుల మౌనిక యళ్లబండి ఇందిరా సయ్యద్ నసీమ బేగం ఎండి షబీనా గంధం రాధ కోళ్ల నాగబాబు గునుపూడి తిరుపాల్ మండవల్లి ఈశ్వర్ తుంపూడి వెంకటకృష్ణగుప్తా నేదునూరి గంగాధర్ కడలి వాసు గండి భూషణం బొమ్మిడి మధు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసులో సంచలనం.. నలుగురు అరెస్ట్



అమరావతి :తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నలుగురు నిందితుల్ని సీబీఐ సిట్ అరెస్టు చేసింది. ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్.. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలోని వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్, తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్‌ను అరెస్టు చేశారు. అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ప్రవీణ్‌కుమార్ నివాసానికి తీసుకెళ్లారు. నలుగురికీ జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో.. తిరుపతి సబ్ జైలుకు తరలించారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వ్యవహారంలో సంచలనం నమోదైంది. ఈ కేసులో సీబీఐ సిట్ అధికారులు నలుగుర్ని అరెస్ట్ చేశారు. ఉత్తరాఖండ్ రూర్కీలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విపిన్, పామిల్‌తో పాటుగా తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఎండీ డా రాజు రాజశేఖరన్‌లు.. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలోని పెనుబాకలో ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో అపూర్వ చావడాలను సీబీఐ సిట్ అధికారులు తిరుపతిలో అరెస్టు చేశారు.ఈ నలుగుర్ని ఆదివారం సాయంత్రం అరెస్ట్ చేసి.. రాత్రి 10.30కు తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి నివాసంలో ప్రవేశపెట్టారు. ఈ నలుగురికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో నమోదైన కేసులో నలుగుర్ని అరెస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో గతేడాది సెప్టెంబర్ 25న తిరుపతి ఈస్ట్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే.. ఏపీ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆత ర్వాత ఈ కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఏపీ పోలీసు అధికారులతో సిట్ ఏర్పాటైన సంగతి తెలిసిందే.వెంటనే రంగంలోకి దిగిన సీబీఐ సిట్ దర్యాప్తును ముమ్మరం చేసి.. గత మూడు రోజులుగా వైష్ణవి డెయిరీకి చెందిన డ్రైవర్లు, టీటీడీ సిబ్బందిని ప్రశ్నించారు. అక్కడ వెల్లడైన సమాచారం ఆధారంగా విపిన్, పామిల్, అపూర్వ చావడా, రాజు రాజశేఖరన్‌లను ఆదివారం ప్రశ్నించేందుకు పిలిచారు. ఈ క్రమంలో చెన్నై ఏఆర్ డెయిరీ పేరుతో శ్రీవైష్ణవి డెయిరీ ప్రతినిధులే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం టీటీడీకి నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్నట్లు సిట్ తేల్చింది. శ్రీవైష్ణవి డెయిరీ ఏఆర్ డెయిరీ పేరును ముందుపెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు, ఇతర పత్రాలు ఉపయోగించారట.అలాగే జార?ండ్‌కు చెందిన భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు భారీగా నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని.. మిగిలిన చోట్ల నెయ్య సేకరించి సరఫరా చేసినట్లు గుర్తిం చారు. ఈ అంశంపై ఆ సంస్థ సిట్ ప్రశ్నలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేద ంటున్నారు. అలాగే దర్యాప్తులో కూడా పలు కీలక అంశాలు బయటపడ్డాయంటున్నారు. దర్యాప్తులో తేలిన అంశాలపై సిట్ అధికారులు ఆయా సంస్థల ప్రతినిధుల్ని ప్రశ్నించగా వారు సరైన సమాధానాలు చెప్పలేదని తెలుస్తోంది. ఈ క్రమంలో విచారణకు సహకరించకపోవడంతో నలుగుర్ని సిట్ అరెస్టు చేసినట్లు సమాచారం.

# ఏపీలో తల్లిదండ్రులకు అలర్ట్.. 1 నుంచి 19 ఏళ్ల పిల్లల వరకు ఈ టాబ్లెట్ కచ్చితంగా వేయండి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 1-19 ఏళ్ల పిల్లలకు ఉచిత అల్బెండజోల్ మాత్రలు అందజేస్తారు. వీటిని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్వాడిల్లో పంపిణీ చేస్తారు. డీవార్మింగ్ పిల్లల ఆరోగ్య వృద్ధికి అవసరం. నులిపురుగుల నివారణ కోసం తప్పనిసరిగా మాత్రలు ఇవ్వాలని అధికారులు సూచించారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని కూడా సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఇవాళ అల్బెండజోల్ మాత్రలు (నులిపురుగుల నివారణ మాత్రలు)ను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. నేడు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 1 నుంచి 19 ఏళ్లలోపు వయసున్న వారికి వీటిని వేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. ఇవాళ స్కూలుకు హాజరు కాని వారికి 17వ తేదీన అందజేస్తారు. అంగన్‌వాడీలలో నమోదు చేసుకున్న పిల్లలతో పాటు పాఠశాలలకు వెళ్లని చిన్నారులకూ వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించారు. తల్లిదండ్రులు గమనించి అల్బెండజోల్ మాత్రలు తీసుకుని పిల్లలకు వేయాలని సూచిస్తున్నారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని అధికారులంతా సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని అధికారులు సూచించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల్లోను కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. 'కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయాలి. 1-19 ఏళ్ల వయస్సు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరుగుతుంది. తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలి' అన్నారు.'పిల్లల కడుపులో నులిపురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటి నుంచి బయటపడేందుకు వైద్యుల సూచన మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి. 1-2 ఏళ్ల చిన్నారులకు సగం మాత్ర(200 మి.గ్రా), ఆపైన 19 ఏళ్ల వరకు ఒక మాత్ర (400 మి.గ్రా) ఇవ్వాలి. ఆల్బెండజోల్ సురక్షితమైన మాత్ర. నులి పురుగులను పూర్తిగా నిర్మూలించి, రక్త హీనతను తగ్గించేందుకే ఆల్బెండజోల్ మాత్ర.. బాగా చప్పరించి, శుభ్రమైన తాగునీటితో మింగాలి. ఈనెల 10న మాత్రలు తీసుకోకుండా మిగిలిపోయిన వారికి 17న మాత్రలు ఇస్తారు. మాత్రల పంపిణీ అనంతరం చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి' అని అధికారులు సూచించారు.

# తిరుమలలో ఆ ఒక్కరోజు వాళ్లకు అనుమతి లేదు.. దయచేసి రావొద్దు, టీటీడీ కీలక ప్రకటన



అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన గమనిక.. ఈ నెల 12వ తేదీన జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష చేశారు. తిరుమలలో రామకృష్ణతీర్థ ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీటీడీ భద్రతా సిబ్బంది, పోలీసుల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అనంతరం, అన్నప్రసాదం, తాగునీరు, వైద్యం సదుపాయాలు, అటవీ శాఖల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. వారికి మాత్రం అనుమతి ఉండదు.తిరుమలలో ఫిబ్రవరి 12వ తేదిన జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తిరుమల గోకులం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. తిరుమలలో జరిగే అతి ముఖ్యమైన తీర్థ ఉత్సవాలలో ఒకటైన రామకృష్ణతీర్థ ముక్కోటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం షామియానా, రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ప్రకటనలు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. టీటీడీ భద్రతాసిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం భద్రత, అన్నప్రసాదం, తాగునీరు, వైద్యం, ఆరోగ్యం, అటవీ విభాగాల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. పాపవినాశనం వద్ద భక్తులకు అన్నప్రసాదం పంపిణీకి అవసరమైన శ్రీవారి సేవకులను నియమించాలని కోరారు.అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులను, వృద్ధులను, పది ఏళ్లలోపు చిన్నారులను అనుమతించబోమని తెలియజేశారు. తీర్థం వద్ద పూజలు సకాలంలో పూర్తి చేయాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. కాగా గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఎపిఎస్‌ఆర్టీసీ నుంచి బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

తిరుమల శ్రీవారి పౌర్ణమి గరుడసేవ

తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 12న పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల కోసం వాహన సేవను ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.

తెప్పపై ఆండాళ్ సమేత శ్రీ కృష్ణస్వామివారి విహారం

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు ఆదివారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. కాగా నేటి నుంచి బుధవారం వరకు శ్రీ గోవిందరాజస్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి తెప్పపై ఏడు చుట్లు చుట్టి భక్తులకు కనువిందు చేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఎన్నిసార్లు చెప్పినా మారరా..? హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్: హైడ్రా వీకెండ్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. అబ్దుల్లాపూర్ మెట్ మండలం కొహెడ కూల్చివేతలపై హైకోర్టు పిటిషన్ దాఖలు కాగా.. ఆదివారం అత్యవసరంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హైడ్రా తీరుపై మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం నోటీసులు ఇచ్చి ఆదివారం కూల్చివేయటం ఏంటని ప్రశ్నించింది. ఒక్క రోజులో పత్రాలు సమర్పించడం ఎలా సాధ్యం అంటూ చీవాట్లు పెట్టిందిగ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. బుల్డోజర్లు, జేసీబీల సాయంతో వాటిని నేలమట్టం చేస్తున్నారు. గతేడాది జులై నుంచి ఇప్పటి వరకు దాదాపు 400 నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. అయితే ఈ కూల్చివేతలు వివాదాస్పదం అవుతున్నాయి. హైడ్రా అధికారులు వీకెండ్‌లో కూల్చివేతలు చేపడుతున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. తాము కోర్టులను ఆశ్రయించే వీల్లేకుండా.. కావాలనే సెలువు దినాల్లో కూల్చివేతలు చేపడుతున్నారని అంటున్నారు.ఈ వ్యవహారంపై గతంలో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీకెండ్‌లో కూల్చివేతలు చేపట్టడమేంటని ప్రశ్నించింది. స్వయంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌హైకోర్టు జడ్జి ముందు హాజరు కావాల్సి వచ్చింది. అయినా మరోసారి వీకెండ్‌లో కూల్చివేతలు చేపట్టడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా మారరా..? అంటూ తీవ్రస్థాయిలో ఫైరయింది. సెలవు దినాల్లోనే ఎందుకు కూల్చాల్సి వస్తుందని హైకోర్టు ధర్మాసనం నిలదీసింది. కూల్చివేతల్లో ఎందుకంత హడావుడి చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడింది. నోటీసులిచ్చి తగిన వివరణ ఇచ్చేదాకా ఆగకుండా కూల్చాల్సిన అవసరం ఏముందని హైడ్రా అధికారులను ప్రశ్నించింది. నోటీసులు జారీచేసిన వెంటనే సమాధానం ఇవ్వడానికి తగిన గడువు ఇవ్వకుండా కూల్చివేస్తారా..? అని ఫైర్ అయింది.అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడాలోని ఆదివారం పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ఈ కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ బాల్‌రెడ్డి అనే వ్యక్తి అత్యవసరంగా హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ నేతృత్వంతలోని బెంచ్ విచారించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శుక్రవారం నోటీసులు ఇచ్చి.శనివారమే వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించా రన్నారు. ఆ తర్వాత వివరణ తీసుకోకుండానే.. హడావుడిగా ఆదివారమే కూల్చివేతలు చేపట్టారని తెలిపారు. నోటీసులు జారీచేశాక ఆధారాలు సమర్పించి, వివరణ ఇవ్వడానికి గడువు ఇవ్వలేదని.. అలోపే కూల్చివేతలు చేపట్టడం దారుణమన్నారు. పిటిషన్ తరఫు న్యాయవాది వాదనలను పరిగణలోనికి తీసుకున్న హైకోర్టు జడ్జి లక్ష్మణ్.. ఎన్నిసార్లు చెప్పినా హైడ్రా తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతలను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. నోటీసులపై వారంలోగా సమాధానమివ్వాలని పిటిషనర్‌ను న్యాయస్థానం ఆదేశించింది.

# చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి.. వీడియోలున్నా ప్రభుత్వం ఏం చేస్తోంది?: కేటీఆర్



హైదరాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటనను మాజీ మంత్రి కేటీఆర్ ఖండించారు. ఈ పిరికి చర్యపై హిందు ధర్మ రక్షకుల నుంచి ఎలాంటి స్పందన లేదని ట్వీట్ చేశారు. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నా.. తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. 'ధర్మరక్షకులు దాడులు చేస్తే.. రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు.' అని సెటైర్లు వేశారు.హైదరాబాద్ శివారు చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. మూడ్రోజుల క్రితం దాడి జరగ్గా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాడి విషయంపై రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. దాడి జరిగి రెండ్రోజులవుతన్నా ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమన్నారు. వీడియోలున్నా.. ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. హిందూ ధర్మ పరిరక్షకులు కూడా నోరు మెదపకపోవటం శోచనీయమని ట్వీట్ చేశారు. 'చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడు, గొప్ప పండితుడు శ్రీ రంగరాజన్ గారిపై రెండు రోజుల క్రితం ముష్కరులు దాడి చేశారు. ఈ పిరికిపంద చర్యపై హిందూ మత పరిరక్షకుల నుంచి ఒక్క మాట కూడా లేదు. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నాయి. రెండు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం ఏమైనా చేసిందా? హెూం మంత్రి.. ముఖ్యమంత్రి ఎక్కడా..?' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

రామరాజ్యం పేరుతో దాడి..

శుక్రవారం ఉదయం ఇక్ష్వాకు వంశం వారసులుగా చెప్పుకొంటున్న వీర రాఘవరెడ్డితో పాటు మరో 20 మంది రంగరాజన్ ఇంటికి వెళ్లారు. రామరాజ్యం కోసం ఏర్పాటే తమ లక్ష్యమంటూ వీర రాఘవరెడ్డి ఓ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చిలుకూరు ఆలయ పరిధిలో ఉన్న రంగరాజన్‌ను వారు కలిసి మాట్లాడారు. రామరాజ్య స్థాపనకు సహకరించాలని వీరరాఘవరెడ్డి ప్రతిపాదించాడు. అందుకు రంగరా జన్ తిరస్కరించడంతో అక్కడ వాగ్వాదం చోటుచేసుకుంది. వీరరాఘ వరెడ్డితో పాటు వచ్చినవారు ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో రంగరాజన్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కన్నుకు గాయమైంది.దాడి ఘటన అనంతరం వీరరాఘవరెడ్డి సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పోస్టుచేశారు. అనతరం రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న మెయినాబాద్ పోలీసులు.. వీరరాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దాడి ఘటనపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడిని ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య కూడా ఖండించింది. బాధ్యులపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు అర్చక సమాఖ్య అధ్యక్షుడు అగ్నిహెూత్రం ఆత్రేయబాబు ప్రకటన విడుదల చేశారు.

# ఏపీ మహిళలకు శుభవార్త.. లక్ష మందికి లబ్ధి.. మంత్రి కీలక ప్రకటన..



అమరావతి : మహిళల కోసం ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం తీసుకురానున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలకు త్వరలోనే టైలరింగ్ మీద శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్ మీద శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత.. వారందరికీ కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామన్నారు. కుట్టుమిషన్ల ద్వారా ఇంటి వద్ద నుంచే స్వయం ఉపాధి పొందేలా, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఐదుగురు మంత్రుల బృందం ఆదివారం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటించింది.రాష్ట్రంలోని మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలోనే మరో శుభవార్త వినిపించనుంది.ఈ విషయాన్ని ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రుల బృందం ఆదివారం పర్యటించింది. మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఫరూక్, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డిలతో కూడిన మంత్రుల బృందం.. ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటించింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి సవిత.. త్వరలోనే రాష్ట్రంలోని మహిళలకు టైలరింగ్ మీద శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసి.. ఆ తర్వాత ఆగిపోయిన పలు పనులను తిరిగి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. బీసీల కోసం గతంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని.. వాటిని తిరిగి తీసుకు వస్తామని వివరించారు.రాష్ట్రంలోని లక్ష మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కుట్టు మిషన్లు అందజేస్తామని.. స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు కొత్తరూపు తెస్తామన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రోడ్లను పట్టించుకోక.. రాష్ట్రంలోని రహదారులు దెబ్బతిన్నాయన్న మంత్రి సవిత.. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే 27 వేల కిలోమీటర్ల మేరకు రహదారుల మరమ్మతుల కోసం నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గోతులు పడ్డ రహదారులకు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని.. అలాగే 13 వేల కిలోమీటర్ల మేర రహదారులను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ఇల్లు లేని పేదలకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ శుభవార్త వినిపించారు. 2 లక్షల 30 వేల ఇళ్లను త్వరలోనే పూర్తి చేసి ఇస్తామని తెలిపారు. టిడ్కో కాలనీల్లో ఆలయాలను నిర్మిస్తున్నామన్న నారాయణ.. త్వరలోనే 2 లక్షల 30 వేల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారని నారాయణ విమర్శించారు. కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా దారి మళ్లించారని ఆరోపించారు. 2019 లో ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధులను కేటాయిస్తే.. దానికి మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్రంతో చర్చించి ఆ నిధులను తెచ్చే ప్రయత్నం చేస్తామని నారాయణ వివరించారు.

# తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్.. బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు



హైదరాబాద్: రేవంత్ ప్రభుత్వం రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా పంట పెట్టుబడి నగదు జమ చేయనుంది. నేడు లేదా రేపు ఎకరాకు రూ.6 వేల చొప్పున ఖాతాల్లో వేయనుం ది. ఇప్పటికే ఒక్క ఎకరం ఉన్న 17 లక్షల మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. జమ కాని వారు సంబంధిత ఏఈవో, ఏవోను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రైతు భరోసా పంట పెట్టుడి సాయం డబ్బులు జమ చేసేందుకు రెడీ అయింది. ఇప్పటికే ఎకరం లోపు రైతులకు డబ్బులు జమ చేయగా.. తాజాగా రెండు ఎకరాల లోపు భూమి ఉన్నవారికి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించనున్నారు. ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇవాళ లేదా రేపు రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయనున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈవో లేదా ఏవోను సంప్రదించాలని సూచిస్తున్నారు.కాగా రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం ఎకరానికి రూ.12 వేలు వేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 వేలు రైతుబంధు పేరుతో రెండు విడతల్లో ఇవ్వగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్నే రైతు భరోసాగా మార్చి అదనంగా రెండు వేలు ఇస్తోంది. మొత్తం రూ.12 వేలు రెండు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. సాగులో ఉన్న భూములకు ఈ సాయం అందించనున్నారు.రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు ఫిబ్రవరి 5న తొలి విడతలో నిధులు విడుదలయ్యాయి. మొత్తం 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1.55 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. సిద్దిపేటలో 1.20 లక్షల మంది రైతులు , మెదక్ జిల్లాలో 1.15 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడించారు.రైతు భరోసా సాయం కింద జనవరి 27 నుంచి ఇప్పటి వరకు 21,45,330 మందికి రూ.1,126 కోట్లు జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు లేదా రేపు రెండు ఎకరాల లోపు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు సిద్ధమైంది. విడత వారీగా మార్చి 31 వరకు అర్హులైన రైతులందరికీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని మంత్రి తుమ్మల ఇప్పటికే స్పష్టం చేశారు.

# అందుకు తెలంగాణే ఓ ఉదాహరణ.. దక్షిణాది రాష్ట్రాలకు సీఎం రేవంత్ సంచలన పిలుపు



హైదరాబాద్:దక్షిణాది రాష్ట్రాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన పిలుపునిచ్చారు. కేరళలోని తిరువనంతపురంలో ప్రముఖ దినపత్రిక మాతృభూమి ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యంగం ప్రసాదించిన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఒక్కటవ్వాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. సుపరిపాలన ఉంటే ఏడాదిలోనే ఎంత మార్పు వస్తుందన్నదానికి తెలంగాణే ఓ ఉదాహరణ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన పిలుపునిచ్చారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కేరళలోని తిరువనంతపురంలో.. ప్రముఖ మలయాళీ దినపత్రిక మాతృభూమి ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని, ప్రసంగించారు.దశాబ్దాల పాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నామని.. అందులో భాంగాగనే హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని తెలిపరు. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రేవంత్ పేర్కొన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశామని వెల్లడించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే అని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటామని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతామని రేవంత్ తెలిపారు.సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని... తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? అని నిలదీశారు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తన గళాన్ని గట్టిగా వినిపించారు.

# వైసీపీలోకి రోజా ప్రత్యర్ధి - మారుతున్న లెక్కలు..!



అమరావతి : ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ ముఖ్య నేతలు వరుసగా పార్టీ వీడుతున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. ఈ సమయం లోనే కాంగ్రెస్ లో గతంలో వైఎస్‌తో కలిసి పని చేసిన నేతలు వైసీపీలోకి వస్తున్నారు. తన పార్టీ బలోపేతం కోసం జగన్ కొత్త వ్యూహాలు అమలు చే స్తున్నారు. అందులో భాగంగా ప్రతీ నియోజకవర్గ లెక్కల పైన ఫోకస్ చేసారు. చిత్తూరు జిల్లాలో టీడీపీ ముఖ్య నేత కుటుంబం నుంచి వైసీపీలోకి చేరికలకు రంగం సిద్దం అవుతోంది.

**మారుతున్న లెక్కలు :** ఎన్నికల్లో పరాజయంతో వైసీపీ భవిష్యత్ పైన సందేహాలు మొదలయ్యాయి. 11 సీట్లకే పరి మితం కావటంతో ఈ అనుమానాలకు ప్రధాన కారణం. తాజా గా జగన్ వైసీపీ బతుకుంది.. తిరిగి రాష్ట్రాన్ని ఏలుతుంది అని ధీమా వ్యక్తం చేసారు. జిల్లా పర్యటనలకు సిద్దం అవుతున్న జగన్ పార్టీలో చేరిక ల పైన ఫోకస్ చేసారు. కాంగ్రెస్ సీనియర్ల దశల వారీగా వైసీపీలో చేరేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు. పార్టీ నుంచి ముఖ్య నేతలు బయటకు వెళ్తున్నా.. తనకు ప్రజల మీదనే నమ్మకం ఉందని జగన్ చెబుతున్నారు. ఇక, ఇప్పుడు ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల పైన ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారు.

**వైసీపీలో చేరికలు :** చిత్తూరు జిల్లా నగరి లో టీడీపీ విజయం సాధించింది. అక్కడ భాను ప్రకాశ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. రోజా మంత్రిగా ఉన్న సమయంలో వైసీపీలోని కొందరు ముఖ్యుల మద్దతుతో నియోజకవర్గంలో వైసీపీ నేతలే రోజాకు వ్యతిరేకంగా పని చేసారు. స్వయంగా జగన్ వారికి రోజా గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఇక, ఎన్నికల్లో రోజా ఓడిపోయారు. కొద్ది రోజులుగా రోజా రాజకీయంగా కూటమిని టార్గెట్ చేస్తున్నారు. ఇదే సమయంలో నగరి ఎమ్మెల్యే భాను ప్రకాశ్ సోదరుడు పార్టీ మార్పు అంశం తెర మీదకు వచ్చింది. గాలి ముద్దుక్రిష్ణమ నాయుడు మరణం తరువాత ఇద్దరు సోదరుల మధ్య వైరం మొదలైంది. 2019 సీటు ఖరారు సమయంలోనూ ఇద్దరి మధ్య పోటీ కొనసాగింది. సీటు దక్కించుకున్న భాను ప్రకాశ్ 2019లో ఓడిపోగా.. 2024లో గెలుపొందారు.

**నగరి కేంద్రంగా :** ఇప్పుడు జిల్లాకు చెందిన వైసీపీ నేతలు ఎమ్మెల్యే సోదరుడిని వైసీపీలోకి తీసుకొచ్చే ప్రయత్నం ప్రారంభించారు. ఎమ్మెల్యే సోదరుడు చేరిక ద్వారా రోజా ప్రాధాన్యత తగ్గదని వైసీపీ నేతలు చెబుతున్నారు. రోజాను వ్యతిరేకించిన సొంత పార్టీ నేతలు టీడీపీలోకి వెళ్లారు. దీంతో, రోజా తిరిగి తన పట్టు కొనసాగించే వ్యూహాలు సిద్దం చేస్తున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే సోదరుడు చేరిక ద్వారా నగరిలో ఎలాంటి రాజకీయం చోటు చేసుకుం టుందనే చర్చ వైసీపీ కేడర్ లో కనిపిస్తోంది. అయితే, నియోజకవర్గ ఇంఛార్జ్ గా రోజా కొనసాగుతారని... పార్టీ బలోపేతం కోసం కొన్ని నిర్ణయాలు తప్పవని జిల్లా ముఖ్య నేతలు వివరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో, ఎమ్మెల్యే సోదరుడు చేరిక అంశం పైన అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం.. పవన్ కల్యాణ్ రియాక్షన్ ఇదే..



అమరావతి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 70 స్థానాల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాలను కైవసం చేసుకు న్నాయి.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపో యింది.. దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. దీంతో బీజేపీతో పాటు ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శు భాకాంక్షలు తెలపడంతోపాటు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విశ్వాసం మరో మారు రుజువైందంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**పవన్ కల్యాణ్ ప్రకటన..**

"2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమా లతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికీ, దేశ రాజ ధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోదీ పై ఢిల్లీ ప్రజ లు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకత వకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్క డి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోమ్ శాఖామంత్రి అమిత్ షా దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొ న్నారు. ఆయన రాజకీయ అనుభవం, చా తుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి, బీజేపీ జాతీయ అధ్య క్షులు జె.పి.నడ్డా కూట మిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృ తులయ్యారు." అంటూ పవన్ కల్యాణ్ ప్రకటనలో పేర్కొన్నారు.ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జె.పి.నడ్డా, బీజేపీ, మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలని పవన్ కల్యాణ్ ప్రకటనలో తెలిపారు.

# Delhi dislodges AAP

In a landmark political shift, the BJP has stormed to power in the 2025 Delhi Assembly elections, marking its return after 27 years Aam Aadmi Party (AAP) that ruled for ten years has been ousted by the BJP. It is one of the major setbacks that AAP has suffered since its inception. Despite its misadventures it always remained voters favourite in Delhi. Now with the BJP making a comeback it has suffered not only a big jolt to the party morale but also to the brand Kejriwal. In a historic political shift, the Bharatiya Janata Party (BJP), led by Prime Minister Narendra Modi, has secured a decisive victory in the 2025 Delhi Assembly elections, ending the AAP's decade-long governance in the national capital. This marks the BJP's return to power in Delhi after 27 years. The BJP won 48 out of the 70 Assembly seats, surpassing the majority mark of 36 seats. In contrast, AAP managed to secure only 22 seats, a significant decline from its previous tally of 62 seats in the 2020 elections. The Congress party failed to open account, continuing its decline in the region. Notably, AAP's prominent leaders faced unexpected defeats. Aam Aadmi Party chief Arvind Kejriwal lost the New Delhi seat to BJP's Parvesh Verma by a margin of 4,089 votes. Similarly, former Deputy Chief Minister Manish Sisodia was defeated in the Jangpura constituency. Senior AAP leaders, including Saurabh Bharadwaj in Greater Kailash and Somnath Bharti in Malviya Nagar, also lost their seats.After ten years in power, AAP encountered strong anti-incumbency sentiments, with voters expressing a desire for change.Legal troubles and corruption allegations against key leaders, including Kejriwal and Sisodia, further diminished public trust in the party. Meanwhile, the BJP successfully leveraged AAP's shortcomings, presenting a development-driven gover-



nance model that resonated with the electorate. This electoral outcome serves as a critical juncture for AAP. The party must undertake a comprehensive introspection. Perhaps it is time it realised that it would be a good idea to remain with the INDIA bloc and playing solo is not always a good idea. One of the major reason for its defeat might have been the division of votes. Congress though did not gain but pulled it down. Addressing the corruption allegations transparently and implementing internal reforms will be essential to rebuild credibility. Reassessing policy positions and strengthening grassroots connections can help the party reconnect with its core voter base. In his concession speech, Arvind Kejriwal acknowledged the defeat and extended his congratulations to the BJP, expressing hope that the new government will fulfill its promises to the people of Delhi. The results of the 2025 Delhi Assembly elections send a strong and clear message to all political parties—governance, credibility and adaptability matter more than rhetoric.The political parties cannot rely solely on past achievements; they must continuously evolve and deliver on public expectations. Ultimately, there are no shortcuts to winning voters' trust— even freebies have their limits.

# Trump's vision for Gaza: Paradise or purgatory?

President Donald Trump's proposal for Gaza is more than just another audacious policy move—it is a collision of commerce, geopolitics and powerEveryone saw it unfold. This is the harsh reality of life in the Devil's paradise, where desires are transformed into laws, ambitions become twisted ethics, and behaviour is coerced into the very fabric of the system. The truth? To survive here, one must bow to the powers that be, no matter the cost. Conscience and integrity are irrelevant—praise those in power or face annihilation. President Donald Trump welcomed Prime Minister Benjamin Netanyahu—an alleged war criminal wanted by the International Criminal Court—as the first foreign leader in his second term, declaring his grand vision to take control of Gaza, turning it into a "brave new Levantine Riviera" by cleansing over 2 million Palestinians.Nevertheless, the proposal has sparked strong opposition. Saudi Arabia, a key ally of Trump, swiftly condemned it, insisting that no nation would recognise Israel without the creation of an independent Palestinian state. Jordan and Egypt also rejected the idea of accepting millions of displaced Palestinians. The mere announcement of this plan starkly illustrates the chaotic grandeur of Trump's vision. Yet, his proposal, however audacious, was no accident of rhetoric.It was a calculated, methodical blueprint, crafted long before Trump's second term in office. With Netanyahu—a willing ally in these manoeuvres—Trump painted a picture of Gaza not as a refuge for the Palestinian people, but as a commercialised "paradise" defined not by its displaced residents, but by foreign investments and a transformation into a luxury resort.Trump's proposition, laden with both visionary ambition and horrific repercussions, challenges the entrenched paradigm. This proposal, as reported, was not born of sudden whim, but the culmination of years of deliberation within Trump's inner circle—an enterprise in which his son-in-law, Jared Kushner, played a pivotal role in positioning the geopolitical and commercial components across Asia.Kushner's claim, in a recent inter-



view with the Financial Times, that his "ability to see trends before others" uniquely positions him to capitalise on opportunities others find unpalatable, resonates with the underlying logic of Trump's plan. It's a logic that blurs the line between statecraft and property development, where geopolitical ambitions are pursued not merely for strategic supremacy but also as a means to expand a business empire throughout Asia.This fusion of commerce and conquest is as disquieting as it is unprecedented, conjuring images of modern-day feudalism, where land and people are subjugated to serve the profit motives of a privileged few. What is truly striking, however, is that Trump's plan could offer a rare and pivotal opportunity for Arab nations, whose history of disunity has long hindered their collective potential.Regional players—Saudi Arabia, Egypt, Iran, Qatar, Jordan, and others—have long danced to contradictory rhythms, using Palestine as a symbol to justify their betrayals, while failing to act with sincerity or consequence.These rivalries, cultivated over decades of political expediency, have reduced Palestinians from champions of an independent cause to mere pawns in a game that has been further complicated by internal rifts within Palestinian movements.For far too long, the Arab states have abandoned Palestine's plight in favour of personal ambition and strategic alliances, turning the Palestinian cause into a commodity—moulded and shaped according to the whims of foreign powers. This latest manoeuvre must be understood within the context of the convoluted history of Arab disunity—an entangled web of colonial subterfuge, sectarian fragmentation, and a legacy of betrayal that has persistently eroded Palestinian sovereignty and reduced their cause to a tragic geopolitical instrument.The Arab world, once intoxicated by the idea of pan-Arab unity, has repeatedly succumbed to its internal fissures, never able to overcome the corrosive forces of realpolitik and self-interest. Behind the veneer of solidarity and proclamations of support for Palestinian self-determination, there lies a catalogue of secretive agreements, covert operations, and Machiavellian plots that have long entangled the region.While the Sykes-Picot Agreement remains the most infamous symbol of colonial partition, it is far from the only clandestine accord that has shaped the fate of Palestine.Lesser-known pacts, such as the Husayn-McMahon Correspondence, which promised Arab independence in exchange for rebellion against the Ottoman Empire, were later betrayed in favour of European imperial amb itions.Similarly, the post-World War II period saw Arab states engage in secret dealings with both Western and Soviet powers, each prioritising their strategic interests over Palestinian rights. Agreements such as the Baghdad Pact and the Eisenhower Doctrine—purportedly aimed at regional stability—left the Palestinian cause sidelined in favour of Cold War allegiances, perpetuating cycles of betrayal.And perhaps most insidious of all were the secret negotiations between Arab leaders and Israel, at times tacit and other times more explicit, often involving quiet exchanges of territory, economic support, or even military cooperation, all under the guise of broader diplomatic manoeuvres.These acts of realpolitik—often driven by the selfish interests of a few at the expense of the many—have left Palestine isolated, its sovereignty forfeited in a game of geopolitical chess. The fractured nature of Arab leadership, perpetuated by sectarianism and divergent national ambitions, only serves to deepen the wound. While leaders such as Egypt's Nasser sought to rally the Arab world under a banner of unity, his efforts were consistently thwarted by rivalries and internal conflicts.Today, these past betrayals reverberate in the region's collective psyche, leaving Palestinian aspirations still choked by the suffocating embrace of powers both external and internal, with the dream of a unified Arab world and a free Palestine rendered ever more elusive by the cynical.Yet, it is precisely this history that makes Trump's audacious proposal so paradoxically compelling. Here lies an opportunity for the perennial exiles—the Palestinians—not as pawns in a geopolitical chess game, but as potential agents for the reawakening of Arab unity.For decades, Palestinian suffering has been wielded as a symbol of resistance, a poignant reminder of an exodus that began with the Nakba in 1948. However, the continued instrumentalisation of Palestinian tragedy by neighbouring Arab regimes—who have long used the plight of these people as a rhetorical tool without offering substantial solutions. It is within this environment of ambivalence and simmering tension that Trump's proposal must be viewed as a paradigm-shifting moment. The convergence of statecraft and property development, epitomised by Trump and Kushner's ambitions, signals a departure from conventional geopolitical paradigms. We are stepping into an era where the shifting power of oligarchies is increasingly driven by the convergence of economic gain and political opportunism—a transformation with far-reaching consequences for the future of West Asia.Whether this radical reimagining of Gaza could catalyse Arab unity remains uncertain, inherently tied to the unresolved contradictions within the region's historical legacy. Trump's Riviera dream for Gaza is as much a test of American resolve as it is a crucible for Arab unity—a proposition that, if realised, could compel the Arab states to transcend their long-standing acrimony and mistrust.However, the likelihood remains that this bold gambit, with all its extravagant rhetoric and ambitious visions, will only serve to deepen existing rifts, leaving Palestinians once again at the mercy of external schemes.

# Flying faster-than-sound travel closer to reality

Boom Supersonic successfully tested its prototype supersonic aircraft, proving that supersonic commercial travel is not just a dream but an imminent realityA significant milestone in commercial aviation history has been achieved. Boom Supersonic, a Colorado-based startup, completed a successful test flight of its prototype supersonic aircraft XB-1, demonstrating that commercial air travel at faster-than-sound speeds is not only feasible but may soon be available for frequent flyers, cutting average intercontinental flight times in half.When we think of supersonic commercial aviation, Concorde often springs to mind. Concorde was an iconic aircraft that flew passengers across the Atlantic in just three hours. It was the first commercial supersonic aircraft, and it flew twice the speed of sound for Air France and British Airways from 1976 to 2003. Concordes were retired in 2003 due to excessive costs, high fares and loud noise. Since then, aerospace giants like Airbus and Boeing have never delivered a commercial-scale replacement.So, what makes Boom different? Boom's team didn't view past failures as insurmountable obstacles. Instead, they saw them as engineering challenges to be overcome with a fresh mindset. Unlike traditional companies that would try to upgrade a subsonic plane to go faster, Boom's team designed every component, from the aerodynamic shape and propulsion system to the fuel system, specifically for supersonic travel.The company exemplifies how ignoring legacy assumptions and knowledge can unlock groundbreaking solutions.Boom's engineers embraced the concept of "unlearning," jettisoning assumptions that certain design elements were necessary or that certain hurdles were insurmountable. Unlearning allowed Boom to innovate with advanced composite materials, wing design and a new noise-reduction strategy.They rewrote the rules of the game, overcame longstanding technical barriers and ignited fresh interest in supersonic flight. Established players like Boeing and Airbus often shy away from radical changes for fear of failing or cannibalising profitable products. Boom took calculated risks, embraced uncertainty, and refined each step through rapid data-driven iteration.Historically, supersonic jets are fuel guzzlers. Boom's approach combines aerodynamic optimisation with advanced



high-performance materials and a propulsion system designed ground-up to minimise fuel consumption. The propulsion system (Symphony) will run on zero aromatic 100 per cent sustainable aviation fuel (SAF) for sustainable commercial supersonic flights. As a startup, Boom operates with lean teams. This contrasts sharply with the massive bureaucratic hierarchy within aerospace giants. Swift prototyping, quick feedback loops, and a willingness to pivot ensure that new technology is tested and integrated faster than what Boeing or Airbus might manage.The prototype aircraft smoothly transitioned through Mach 1 (the speed of sound) and touched Mach1.1. This technology demonstration will help refine the design ahead of the company's next goal: launching a full-scale 60 to 75-seater supersonic jet called Overture. The founders' vision is that passengers can fly supersonically at tickets comparable to business class fares. Imagine cutting a 7-hour transatlantic flight to 3.5 hours. Suddenly, a business meeting in Delhi and a dinner date in London are feasible on the same day. Overture is being designed to fly 7800 km. It can fly nonstop on routes like Delhi to Frankfurt or New York to London. Faster travel time can be a game-changer for business travellers and high-priority cargo. While Airbus, Boeing, and other established players have the resources and legacy to make big moves, it often takes a nimble newcomer with a fresh perspective and first-principles thinking to challenge what's possible.

# The new geopolitical communication era

With emerging technologies, evolving geopolitical alliances and the dominance of visual storytelling, the way messages are crafted and delivered is being redefined One of the critical areas where visible changes will be witnessed post-January 2025 is the communication landscape geopolitically. This era is positioned to redefine the very speedways of global communication, with a pivotal question arising: Are we on the verge of a 360-degree transformation in communication delivery, content orientation, outreach mechanisms, and the tools we deploy? Geopolitically, the communication ecosystem will embrace a new language—a language of immediacy, focused messaging, results-driven delivery, and the prioritisation of measurable outcomes to identify realistic patterns and global impacts.As the world steps into this new chapter of geopolitical shifts, communication strategies are becoming more sophisticated, dynamic and multidimensional. The need of the hour is to analyse the new alliances afoot in the shifting political landscape and the major geopolitical developments. The evolving political climate is challenging traditional paradigms, compelling communication specialists, diplomats, and policymakers to rethink how messages are crafted, delivered, and received on a global stage.The era demands a communication framework that not only transcends borders but also bridges divides with precision, creativity, and authenticity. In 2025, the phrase "a picture is worth a thousand words" takes on greater resonance. Visual communication has become the most impactful way to deliver messages. A single, well-composed image has the power to



convey emotions, ideas, and narratives that words may struggle to encapsulate. Building on this, the explosion of short-form videos, and 30-second reels, for instance, has transformed the landscape further.Their brevity and emotional depth make them tools of unparalleled influence in shaping public opinion, mobilising support, and even defusing tensions. This evolution places immense responsibility on communicators in the geopolitical arena. Diplomacy, once conducted primarily behind closed doors, is increasingly playing out in the public domain through curated visuals, symbolic gestures and strategic messaging amplified by digital platforms. For foreign policy, the challenge is to balance transparency and strategy, using these tools to build trust while maintaining sensitivity.As social media continues its rapid rise, many ask whether traditional media can still hold its ground in the face of this digital juggernaut. Social media has undeniably globalised and democratised communication, giving individuals, governments, and organisations a direct channel to their audiences.It thrives on immediacy, engagement, and the power to go viral, making it an essential tool in geopolitical communication. However, traditional media is far from obsolete. In an era of information overload, its role as a trusted gatekeeper remains critical. While social media is the messenger of the moment, traditional media provides depth, analysis, and context—elements that are crucial for informed decision-making. For communication to be effective in this new geopolitical era, the two mediums must complement each other, creating a holistic narrative that is both immediate and enduring.The rise of artificial intelligence has added another layer of complexity to global communication. AI-driven analytics enable unprecedented insights into audience behaviour, preferences, and sentiments, allowing for hyper-personalised messaging. These tools are invaluable for diplomats and foreign policy experts, who can now craft messages with immense precision and predict their impact with greater accuracy. However, with these advancements come ethical dilemmas. The line between strategic communication and manipulation can easily blur, necessitating robust frameworks to ensure accountability and fairness. As the communication landscape becomes more intricate, the demand for skilled specialists is growing. These professionals are not just channels for information, they are strategists, analysts, and creators who understand the nuances of messaging in a diverse and rapidly changing world.Traditional media must evolve to remain relevant, embracing digital innovations and audience-centric approaches. Meanwhile, social media must grapple with issues of misinformation, polarisation, and echo chambers, striving to become a platform that unites rather than divides.In this era, communication is no longer just about delivering a message; it is about shaping perceptions, building relationships, and driving action. As the world becomes increasingly interconnected, the ability to communicate effectively will be one of the most powerful tools in navigating the complexities of a neo-geopolitical era. In an era marked by shifting alliances and evolving global priorities, multilateral institutions face both challenges and opportunities.The reworking of commitments by key nations to international frameworks has drawn notice to the fragility of global consensus, raising questions about the role and relevance of these institutions in addressing shared challenges like public health, climate change, and economic inequality. This shifting landscape calls for a more nuanced approach to diplomacy within multilateral spaces, with a renewed focus on collective responsibility. For these institutions to thrive in a complex geopolitical climate, they must leverage communication technologies to foster transparency, engage diverse stakeholders, and amplify their ability to drive action. Whether through the lens of a camera, the reach of a tweet, or the depth of an investigative report, the stories we tell and how we tell them will shape the world in ways we are only beginning to understand.










# ఆ ఇద్దరి అండతోనే ఈ శతకం: రోహిత్ శర్మ



శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ అందించిన సహకారంతోనే సెంచరీ చేయగలిగానని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌ను ఆస్వాదించానని చెప్పాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది.గత కొద్ది రోజులుగా పేలవ ఫామ్‌తో సతమతమైన రోహిత్ శర్మ.. ఈ మ్యాచ్‌లో విధ్వంసకర శతకంతో చెలరేగి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం తన బ్యాటింగ్‌పై సంతోషం వ్యక్తం చేసిన రోహిత్ శర్మ.. పకడ్బందీ ప్రణాళికలతో ఆడినట్లు తెలిపాడు.

**జట్టును గెలిపించడం..**

'ఈ శతకాన్ని ఆస్వాదించాను. ఈ సిరీస్‌లో కీలకమైన మ్యాచ్‌లో జట్టు తరఫున పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ మ్యాచ్‌లో నేను ఎలా బ్యాటింగ్ చేయాలనేది కొన్ని భాగాలుగా విభజించుకున్నాను. వన్డే ఫార్మాట్ టీ20 గేమ్ కంటే పెద్దది.. టెస్ట్ క్రికెట్ కంటే చిన్నది. అయినా పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. నేను సాధ్యమైనంత మేర చివరి వరకు బ్యాటింగ్ చేయాలనుకున్నాను.

బ్లాక్ సాయిల్ పిచ్ కాస్త స్కిడ్ అవుతుంది. ఈ వికెట్‌పై ఫుల్ ఫేజ్ బ్యాట్‌తో ఆడటం కీలకం. అంతేకాకుండా ఇంగ్లండ్ బౌలర్లు శరీరమే లక్ష్యంగా బంతులు వేసేందుకు ప్రయత్నించారు. జరిగి ఆడటానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. అందుకు తగ్గట్లుగా నా బ్యాటింగ్ ప్రణాళికలను సిద్దం చేసుకున్నాను. గ్యాప్స్‌లో షాట్స్ ఆడాను.

గిల్, అయ్యర్ అండతోనే..

నాకు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ నుంచి అద్భుతమైన సహకారం లభించింది. మేం ఒకరికొకరం బ్యాటింగ్‌ను ఆస్వాదించాం. శుభ్‌మన్ గిల్ క్లాస్ ఆటగాడు. అతన్ని నేను చాలా దగ్గరగా చూశాను. పరిస్థితులకు ఏ మాత్రం బెదిరిపోడు. అతని గణంకాలే ఈ విషయాన్ని తెలియజేస్తాయి. మిడిల్ ఓవర్లలో రాణించడం చాలా కీలకం. మిడిల్ ఓవర్లలో రాణిస్తే.. డెత్ ఓవర్ల గురించి చింతించాల్సిన అవసరం ఉండదు. రెండు మ్యాచ్‌ల్లో మేం మిడిల్ ఓవర్లలో రాణించాం.నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ మిడిల్ ఓవర్లలోనే ప్రత్యర్థిని దెబ్బతీసాం. ఈ మ్యాచ్‌లోనూ అదే చేశాం. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తే ప్రత్యర్థిని కట్టడి చేయవచ్చు. మేం జట్టుగా మెరుగ్గా ఉండాలనుకుంటున్నాం. గత మ్యాచ్ తర్వాత కూడా నేను ఇదే చెప్పాను. ప్లేయర్స్‌గా.. టీమ్‌గా అత్యుత్తమంగా రాణించడమే మా లక్ష్యం. కెప్టెన్, కోచ్‌లు చెప్పేదానిపై ఆటగాళ్లకు స్పష్టత ఉంటే.. వారి వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేస్తే ఈ విషయంపై పెద్దగా ఆలోచించాల్సిన అవసరం ఉండదు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

**రోహిత్ శతకం..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బంతుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.అనంతరం భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ రోహిత్ శర్మ(90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్స్‌లతో 119) శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు.

# 'ఏంది నేను జోటా?'.. విరాట్ రియాక్షన్ వైరల్.. అతడిపై ఫ్యాన్స్ గుస్సా

ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేతో కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్ లోకి వచ్చేశాడు. కానీ కోహ్లీ మాత్రం పేలవ ఫామ్‌నే కొనసాగించాడు. ఈ మ్యాచ్ లో 8 బంతులు ఎదుర్కొన్న అతడు ఓ బౌండరీ బాది.. 5 పరుగులకే ఔట్ అయ్యాడు. అదిల్ రషీద్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే కోహ్లీ ఔట్ అవ్వడానికి కారణం.. ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అని క్రికెట్ అభిమానులు అంటున్నారు. అతడిపై విమర్శలు గుప్పిస్తున్నారు.కోహ్లీ ఔట్ అవ్వకముందు బంతిని డ్రైవ్ చేయగా.. అది కాస్త నేరుగా ఇంగ్లాండ్ సారథి జోస్ బట్లర్ దగ్గరకు వెళ్లింది. వెంటనే అతడు బంతిని వికెట్ కీపర్ వైపు విసరగా.. అది మళ్లీ విరాట్ కోహ్లీ వైపునకు దూసుకెళ్లింది. దీంతో కోహ్లీ తన ఏకాగ్రతను కోల్పోయాడని, అందుకే నెక్ట్ బాల్ కు ఔటయ్యాడని అభిమానులు విమర్శలు చేస్తున్నారు. బట్లర్ కావాలనే కోహ్లీవైపు బంతిని విసిరి ఏకాగ్రతను కోల్పోయేలా చేశాడని ఫ్యాన్ అంటున్నారు.

# టాలీవుడ్ - కోలీవుడ్ మాస్ కలయిక



టాలీవుడ్ కోలీవుడ్ కలయిక మరో స్థాయికి చేరుకుంటోంది. గత కొంత కాలంగా తెలుగు హీరోలు తమ మార్కెట్‌ను విస్తరించేందుకు తమిళ దర్శకులతో చేతులు కలుపుతున్నారు. ఇటీవల 'జవాన్' తో ఇచ్చిన అట్లీ, నెల్సన్ 'జైలర్'తో సౌత్ మార్క్‌ను మళ్లీ నిలబెట్టారు. లోకేశ్ కనగరాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ ముగ్గురు మాస్ డైరెక్టర్లు తెలుగులో అగ్ర హీరోలతో సినిమాలు చేయబోతున్నట్టు సమాచారం.క్రేజీ కాంబోల్లో అట్లీ అల్లు అర్జున్ మూవీ ప్రాజెక్ట్ హాట్ టాపిక్‌గా మారింది. అట్లీ ఓ వైపు బాలీవుడ్‌లో 'జవాన్' లాంటి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన తరువాత అక్కడి మార్కెట్‌ను మరింతగా విస్తరించేందుకు సల్మాన్ ఖాన్‌తో సినిమా ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని తెలుస్తోంది. దీంతో అట్లీ మళ్లీ దక్షిణాది మార్కెట్‌పై దృష్టిపెట్టాడు. అందులో భాగంగా అల్లు అర్జున్‌తో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేశాడు.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో వచ్చే ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ నిర్మించబోతోంది. ఇప్పటికే అట్లీ సన్ పిక్చర్స్ కాంబోలో సూపర్ హిట్ 'బిగిల్' వచ్చింది. దీంతో ఈసారి బన్నీతో తీయబోయే సినిమా అంతకంటే పెద్దదిగా ఉండబోతోందని టాక్. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది చివర్లో షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.అసలైతే నెక్ట్ అల్లు అర్జున్ త్రివిక్రమ్ తో సినిమాను స్టార్ట్ చేయాలి. కానీ ఆ ప్రాజెక్టుని బన్నీ హోల్డ్ లో పెట్టె అవకాశం ఉంది. ఇక మరోవైపు ఎన్టీఆర్ కూడా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేయబోతున్నాడు. నెల్సన్ రజినీకాంత్ తో 'జైలర్'తో సూపర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. మాస్ అంశాలతో పాటు కామెడీకి కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చే డైరెక్టర్ కావడంతో ఎన్టీఆర్‌తో చేసే సినిమా వినోదాత్మకంగా ఉండబోతుందని సమాచారం.ఇక ప్రభాస్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ గురించి చెప్పాలంటే, ఇది ఫ్యాన్స్‌కి డ్రీమ్ ప్రాజెక్ట్. లోకేశ్ స్టైల్ మాస్ యాక్షన్ థ్రిల్లర్స్‌కి ఎంతో ఆదరణ ఉంది. 'విక్రమ్', 'లియో' లాంటి సినిమాలతో మార్కెట్‌ను విస్తరించుకున్న లోకేశ్, ప్రభాస్‌తో ఓ డార్క్ యాక్షన్ మూవీ చేయనున్నాడు. ఇది ఎప్పుడు మొదలవుతుందనే విషయంలో ఇంకా సరైన క్లారిటీ రాలేదు. మొత్తానికి, తమిళ దర్శకులతో తెలుగు హీరోల హ్యాట్రిక్ ప్రాజెక్టులు ఇండస్ట్రీలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. వీటిలో ఏది ముందుగా ప్రేక్షకుల ముందుకు వస్తుందో వేచి చూడాలి.

# బాలయ్య-ఆది మధ్య వార్ సినిమాకే హైలైట్!



..గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య అంఖడ-2 పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రాజెక్ట్ పట్టాలెక్కిన ఏడాదే? కుంభమేళా కూడా రావడంతో? కుంభమేళా రియల్ లోకేషన్లనో బాలయ్యపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించే అవకాశం కూడా లభించింది. ఆ రకంగా టీమ్ ఎంతో లక్కీ. సినిమాకి ఇదొక పెద్ద పాజిటివ్ సైన్. సినిమాలో ఈ సన్నివేశాలు ఎంతో ప్రత్యేకంగా హైలైట్ అవ్వబోతున్నాయి.సాధారణంగా కుంభమేళాలో కోట్ల జనాభాని చూస్తే థ్రిల్ ఫీలవుతాం. అలాంటిది వెండి తెరపై ఆ సన్నివేశాలు ఇంకెత అద్భుతంగ ఉంటాయి? అన్నది ఊహకి కూడా అందని విధంగా బోయపాటి వాటిని తీర్చిదిద్దుతారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్ర పోషిస్తున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్ లో వేసిన సెట్స్ లో బాలయ్య-ఆదిపై కీలక యాక్షన్స్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ ఫైట్ కి రామ్ -లక్ష్మణ్ ఆధ్వర్యంలో చిత్రీకరిస్తున్నారు.ఇద్దరి మధ్య జరిగే ఈ ఫైట్ పీక్స్‌లో ఉంటుందిట. ఆరంభంలో బాలయ్య-ఆది నువ్వా? నేనా? అన్న రేంజ్ లో తల పడుతున్నారుట. ఫైట్ క్లైమాక్స్‌లో మాత్రం బాలయ్యతో వార్ అంటే వన్ సైడ్ అయిపోతుంది. ప్రత్యర్థి చావు దెబ్బలు తిని పడిపోతాడు? కానీ ఈ ఫైట్లో మాత్రం ఆది ఎన్ని దెబ్బలు తిన్నా? లేచి మరీ బాలయ్య పై తిరగబడి దాడి చేసే సన్నివేశాలు ఎంతో బలంగా ఉంటాయని యూనిట్ వర్గాలు అంటున్నాయి. ఈ యాక్షన్ సన్నివేశం విషయంలో బోయపాటి క్రియేటివిటీ కూడా తోడవుతుందిట.ఆయన కూడా రామ్ -లక్ష్మణ్ కు కొన్ని యాక్షన్ సీన్స్ రిఫరెన్స్ సెన్ గా పంపిచాడుట. సాధారణంగా యాక్షన్ సన్నివేశాల విషయంలో బోయపాటి భాగస్వామ్యం అన్నది కీలక పాత్ర పోషిస్తుంది. తెరపై బలమైన యాక్షన్ సీక్వెన్స్ కనిపిస్తున్నాయంటే? అక్కడ బోయపాటి విజన్ ఉంటుంది. అందుకే బాలయ్యకు సెకెండ్ ఇన్నింగ్స్ లోప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ అయింది. అఖండలో బాలయ్యపై ఎలాంటి యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయో తెలిసిందే. ఇప్పుడు అఖండ-2 లో ఆ యాక్షన్ పీక్స్ లో ఉంటుంది.

# బన్నీ-త్రివిక్రమ్ మధ్యలో మమ్ముట్టి అందుకేనా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా సినిమాకి సన్నాహాకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. బన్నీపుష్పనుంచి రిలీవ్ అయి సక్సెస్ని ఆస్వాదిస్తుంటే? గురూజీ మాత్రం తన సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. వేసవి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రెడీ అవుతున్నారు. దీనిలోభాగంగా నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పనుల్లో బిజీగా ఉన్నారు.ఈ నేపథ్యంలో గురూజీ కాంపౌండ్ నుంచి ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఈ సినిమాలో మాలీవుడ్ సూపర్ స్టార్ మమ్ముట్టి నిరంగంలోకి దించాలని యోచన చేస్తున్నారట. ఓ స్టార్ హీరో కోసం సినిమాలో ఓ బలమైన పాత్ర రాశారట. అదీ బన్నీ పాత్రకు ధీటుగా ఉంటుందట. పాత్రలో చిన్న పాటి నెగిటివ్ కోణం కూడా ఉంటుందని లీకులందుతున్నాయి. అయితే ఈ పాత్రను మమ్ముట్టిని దృష్టిలో పెట్టుకుని రాసింది కాదట.ఓ స్టార్ నటుడైతే బాగుంటుందని రాసిన రోల్ అట. మరి మమ్ముట్టినే దించడానికి కారణాలు ఏంటి? అంటే అక్కడ మార్కెట్ ని బేస్ చేసుకుని ఎన్ క్యాష్ చేసుకునే ఐడియాలో భాగంగా మమ్ముట్టిపేరు తెరపైకి వస్తోందంటున్నారు. మాలీవుడ్ లో ఐకాన్ స్టార్ కి ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అక్కడ భారీగా అభిమానులున్న స్టార్ బన్నీ. బన్నీ నటించిన ప్రతీ సినిమా మాలీవుడ్ మార్కెట్ లో భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. బాగుంటే అక్కడ నుంచి మంచి వసూళ్లు రాబడుతుంటాయి.అయితే గురూజీ ఇప్పుడు బన్నీతో తీస్తోంది పాన్ ఇండియా చిత్రం. అలంటి చిత్రానికి బన్నీ మాలీవుడ్ మార్కెట్తో పాటు అదే భాషకు చెందిన మరో పేరున్న నటుడైతే వసూళ్లు అక్కడింకా అధికంగా వచ్చే అవకాశం ఉంటుందన్న ప్లానింగ్ లో భాగంగా మమ్ముట్టిని లైన్ లోకి తెస్తున్నట్లు తెలుస్తోంది. మాలీవుడ్ లో మమ్ముట్టి మెగాస్టార్ చిరంజీవి లాంటి వారు. అందుకే బన్నీ క్రేజ్ కి మమ్ముట్టి మాలీవుడ్ ఇమేజ్ కూడా తోడైతే అది వేరే లెవల్లో ఉంటుంది. 10 రూపాయలు వచ్చే చోట చోట ఒకేసారి 30 రూపాలయలు రావడానికి అవకాశం ఉంటుంది. అందుకే గురూజీ ఇలా మమ్ముట్టిని సీన్ లోకి తెస్తున్నట్లు కనిపిస్తుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM